క్లుప్తంగా

రేపు ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష

కారంచేడు: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షలకు అవసరమైన మోడల్ టెస్ట్ ఈనెల 26వ తేదీన జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా శాప్ అధ్యక్షుడు కే పిచ్చయ్య ఒక ప్రకటలో తెలిపారు. 8వ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు చదువుకొనే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపకార వేతనాన్ని మంజూరు చేస్తుంది. దీని కోసం డిసెంబర్ 3వ తేదీన పరీక్షను నిర్వహిస్తుంది. ఈ పరీక్షకు సిద్ధపడటానికి వీలుగా శాప్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ నిర్వహించి వారిలో అవగాహన కల్పిస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు 26వ తేదీన కారంచేడు యూపీలోను, పర్చూరు వీఆర్ హైస్కూల్, వేటపాలెం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, చీరాల ఎన్ఆర్‌పీఎం హైస్కూళ్లలో పరీక్ష జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం కే పిచ్చియ్య 98498 98808, ప్రధాన కార్యదర్శి టీవీ సురేష్ 90305 57325 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 26 ఆదివారం ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష జరుగుతుందని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ బాధ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు మండలంలోని జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు, ఈ పాటికే పరీక్ష కోసం దరఖాస్తు చేసిన విద్యార్థులందరూ అర్హులేనని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు మోడల్ పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి రావాలని కోరారు.

జూదరుల అరెస్టు

జే.పంగులూరు: మండల పరిధిలోని ఆరికట్లవారిపాలెంలో పూర్తి సమాచారంతో శుక్రవారం రేణింగవరం ఎస్సై తిరుపతిరావు సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 6360 స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ మండలంలోని ఎవరైనా పేకాటలు, కోడి పందేలలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉద్యాన సాగు రైతులకు రాయితీలు

చీరాల టౌన్: ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని.. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖాధికారి అలేఖ్య సూచించారు. శుక్రవారం మండలంలోని కావూరివారిపాలెం గ్రామంలో సాగు చేస్తున్న ఉద్యాన పంటలను ఉద్యానశాఖ అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పూలు, ఆకుకూరలు, కూరగాయలు సాగు చేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తుందన్నారు. ఉద్యాన రైతులకు 40 శాతం సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్లు, పూల తోటలకు హెక్టారుకు రూ.16 వేల సబ్సిడీ, ఇతర రాయితీలు అందిస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకుని వృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, ఆర్బీకే సిబ్బంది ఉన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అద్దంకి రూరల్: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం అందించారు. అద్దంకిలోని మొండితోకపాలేనికి చెందిన మొండితోక అశోక్ గ్రూప్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో ఫీజులు, పుస్తకాల కోసం 1992–93 పదో తరగతి పూర్వ విద్యార్థి ఎన్ఆర్ఐ కూకట్ల శ్రీనివాసరావు రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కోనేటి నాగేశ్వరరావు, సోమేపల్లి రాము పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

27న మార్టూరులో జాబ్ మేళా

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులోని కొణిదెన రోడ్డులో గల వీఎస్ఆర్ అండ్ ఏఎం డిగ్రీ కళాశాలలో ఈనెల 27వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలు నుంచి నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డీ తమ్మాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలకు సంబంధించి 150కి పైగా ఖాళీలు భర్తీ చేయనున్నట్లు తమ్మాజీ తెలిపారు. 18 నంచి 35 ఏళ్లలోపు వయసుగల 10వ తరగతి నుంచి ఐటీఐ, పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువకులు 27వ తేదీ ఉదయం 9 గంటలకు తమ బయోడేటా, సర్టిఫికెట్లతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వివరాలకు 99888 53335 నంబరును సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

సంక్షేమంలో చరిత్ర సృష్టించిన రాష్ట్రం

- రెట్టించిన ఉత్సాహంతో 'వై ఏపీ నీడ్స్ జగన్'



జక్కావారివీధిలో ఇంటింటికి వెళ్లి మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

చీరాల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని క్లస్టర్–1 జక్కావారివీధి సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ సూచనలతో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఇంటింటికి నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను కరపత్రాలను ఇంటికి వెళ్లి ప్రజలకు అందించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో ఎంతో మంది లబ్ధి పొందారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల సారథిగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల మేలు చేసే పలు సంక్షేమ పథకాలను అందించిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు–1 కొండ్రు బాబ్జి, వార్డు కౌన్సిలర్ గోలి జగదీష్, అక్కల శంకర్, సచివాలయం కన్వీనర్లు అవ్వారు బాలాజీ, బలగంశెట్టి అంకమ్మరావు, వలంటీర్లు, గృహసారథులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

32వ వార్డులో..

పట్టణంలోని 32వ వార్డులో వార్డు కౌన్సిలర్ గొట్టిపాటి ఎబినేజర్ అధ్యక్షతన మున్సిపల్ క్లస్టర్–1 జయంతిపేట సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలన్నారు. రాష్ట్రానికి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని వివరించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు–1 కొండ్రు బాబ్జి, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి కోలా శివ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎస్.అనిల్, కో ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కె.యానాదిరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలానే చీరాల రూరల్ మండలం విజయనగర్ కాలనీ సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

కుంకలమర్రు (కారంచేడు): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందించేలా సిబ్బంది పని చేయాలని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కుంకలమర్రు గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. కుల, మతాలు, పార్టీలు, ప్రాంతాలు తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాల్సిన పథకాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

బల్లికురవ: రాష్ట్ర ప్రజల సంక్షమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. మండలంలోని కొప్పరపాలెం గ్రామంలో పార్టీ జెండా అవిష్కరణతో పాటు డిస్‌ప్లే బోర్డులు ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమ పథకాలు అర్హులందరికి పార్టీలకు అతీతంగా అందాలంటే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ ఉపాధ్యక్షుడు టీపి సుబ్బారెడ్డి, సర్పంచ్ పీ. అమల జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోఆర్డీ సుమతి స్థానిక నేతలు పాల్గొన్నారు.

భీమవరంలో వై ఏపీ నీడ్స్ జగన్..

ఇంకొల్లు (చినగంజాం): వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండలంలోని భీమవరం సచివాలయ పరిధిలో శుక్రవారం మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం సచివాలయ పరిధిలో అందించిన లబ్ధికి సంబంధించిన వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును సచివాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, పంచాయతీ సర్పంచ్ చెన్నుపాటి రాజ్యలక్ష్మి, స్వాములు, పీఏసీఎస్ చైర్మన్ పాటిబండ్ల గోపాలస్వామి, వార్డు సభ్యులు చెన్నుపాటి సుబ్బారావు, సాదా కనికరం, వైఎస్సార్ సీపీ నాయకులు పిన్నేపల్లి శ్రీనివాసరావు, రెబ్బస్వామి, సలీశం చిన రాఘవయ్య, ఆముదాలపల్లి కోటయ్య, ఎస్ రవీంద్ర, ఆర్ ఫైజిల్‌బాబు, కొండపాటూరి బ్రహ్మయ్య, ఆర్ చలమయ్య, ఇస్తర్ల వెంకట్రావు, రేవెళ్ల రాంబాబు, ఈఓఆర్డీ శ్రీనివాసరావు, కార్యదర్శి శశి, దుర్గాప్రసాద్, వలంటీర్‌లు పాల్గొన్నారు.



కొటికలపూడిలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న నాయకులు



భీమవరంలో లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

అద్దంకి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని అద్దంకి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని కొటికలపూడి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బీ. సిద్దయ్య, సచివాలయ కన్వీనర్లు నల్లబోతు వెంకటేశ్వర్లు, చిలుకూరి శ్రీకాంత్, గండూరి పాండురంగారెడ్డి, గృహసారథులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



విజయనగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి మాట్లాడుతున్న నాయకులు



కొప్పరపాలెంలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభిస్తున్న పేరయ్య



కుంకలమర్రులో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న అధికారులు

మహిళా మార్ట్ ఏర్పాటుతో ఆర్థికాభివృద్ధి



మహిళా మార్ట్‌లో వస్తువులు కొనుగోలు చేస్తున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల టౌన్: మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారు.. మహిళలు తయారు చేసిన వస్తువులను తక్కువ ధరలకే విక్రయించేలా పొదుపు మహిళల ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా మార్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచించారు. శుక్రవారం మండలంలోని ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్ వద్ద ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించారు. సాధారణ పౌరుడిలా మార్ట్‌లో వస్తువులను కొనుగోలు చేసి బిల్లు చెల్లించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చీరాల నియోజకవర్గంలో పొదుపు మహిళలు తీసుకున్న రుణాలతో పలు రకాల వస్తువులను తయారుచేస్తున్నారని వాటిని మహిళా మార్ట్ ద్వారా అమ్మకాలు చేస్తుండటం సంతోషమన్నారు. దీని ద్వారా సీఎం జగన్ చేస్తున్న కృషి, లక్ష్యం నెరవేరుతుందన్నారు. మహిళా మార్ట్‌లో అన్ని రకాల నిత్యావసర సరుకులు తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు అమ్మకాలు చేస్తున్నారని చెప్పారు. చీరాల, పరిసర ప్రాంతాల ప్రజలు మహిళా మార్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పొదుపు మహిళలే మహిళా మార్ట్‌లను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, మున్సిపల్ డీఈ ఐసయ్య, పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రా పూర్తి బాధ్యత ఉద్యోగులదే



చీరాలలో సూచనలందిస్తున్న ఎంపీడీవో, ఎంఈవోలు



కాకానిపాలెంలో క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చీరాల టౌన్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాల్సిన బాధ్యత ఉద్యోగులు, వలంటీర్లదేనని ఎంపీడీవో కే నేతాజీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అన్నీ పంచాయతీల కార్యదర్శులు, హైస్కూళ్ల వ్యాయామోపాధ్యాయులతో 'ఆడుదాం ఆంధ్రా'పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుంచి అన్నీ సచివాలయాల పరిధిలో పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 15 ఏళ్లు పైబడిన బాలబాలికలు అందరు ప్రతి ఒక్కరిని విధిగా పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో మహిళలు కూడా పాల్గొనవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. కేవలం ప్రజలు, యువతీ, యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. క్రీడాకారుల ఇంటిని వలంటీర్లు సందర్శించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయడంతో పాటుగా క్రీడా మైదానాలకు పంచాయతీ కార్యదర్శులు ఇన్‌చార్జిలుగా వ్యవహరించాలని, ప్రతీ మైదానంలో విధిగా క్రికెట్, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో సమన్వయ కమిటీ సభ్యులైన పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, మహిళా పోలీస్, స్కూల్ హెచ్ఎం, పీడీ, పీఈటీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎంఈవోలు పి.సుబ్రమణ్యం, ఈ సుధారాణి, ఈవోఆర్డీ మురళీబాపూజీ, కార్యదర్శులు, పీఈటీలు పాల్గొన్నారు.

క్రీడా మైదానం పరిశీలన..

అద్దంకి రూరల్: అద్దంకిలో ఆడుదాం ఆంధ్రాకు క్రీడలకు స్థానిక కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పలువురు అధికారులు పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణకు పలు సూచనలు చేశారు. వార్డు సచివాలయ స్థాయిలో ఈనెల 24 నుంచి జనవరి 10 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని, జనవరి 14 నుంచి సచివాలయ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంఈవో సుధాకరరావు, కోఆర్డినేటర్ కె. సుబ్బారావు, సుదర్శన్‌రాజు, విష్ణు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

27, 28 తేదీల్లో విజయవాడలో మహాధర్నా

చీరాల అర్బన్: స్వాతంత్ర్యం ముందు నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 27, 28 తేదీలలో విజయవాడ జింఖాన స్టేడియంలో జరిగే మహాధర్నా జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సన్నాహక సభను నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



డ్రైన్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. పట్టణంలోని 31, 32, 33 వార్డుల్లో విద్యుత్ సమస్యలు, డ్రైన్లు, పార్కుల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ జి.ప్రభాకరరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.అనిల్, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, కీర్తి వెంకట్రావు, పార్టీ నాయకులు గోలి గంగాధర్, జంగా ప్రేమకుమార్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ డొక్కా కొండయ్య, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

27న శ్రీగిరిలో అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం

ఒంగోలు మెట్రో: ఒంగోలు కొండమీద గల శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 26, 27 తేదీల్లో కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి తెలిపారు. 26వ తేదీ సాయంత్రం అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, మృత్సంగ్రహణం, కుంభ నివేదనం, ఉక్త హోమం నిర్వహిస్తారు.

నిస్సహాయుల జీవనానికి సహాయం

ఒంగోలు అర్బన్: ఇంటి పెద్దను కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబానికి సూర్యశ్రీ ట్రస్టు జీవనం కల్పించేలా ఆర్థిక, వస్తు సహాయం అందించారు. నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామానికి చెందిన రావూరి అశ్విని భర్త సతీష్ ఏడాది క్రితం మరణించడంతో ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగించేందుకు వీలులేక ఇబ్బందుల్లో ఉంది. ట్రస్టును సంప్రదించగా, ఇస్త్రీ చేసుకుని జీవించేందుకు రూ.30 వేలతో ఇస్త్రీ పెట్టె, నాలుగు చక్రాల బండితో పాటు నిత్యవసర సరుకులను శుక్రవారం ట్రస్టు కార్యాలయంలో అందజేశారు.

ఘనంగా కార్తీక మాస వనభోజనాలు



భావన్నారాయణ స్వామి ఆలయంలో కార్తీక భోజనాలు

చినగంజాం: స్థానిక భూ సమేత భావన్నారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక మాస వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అళహరి మోహన లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో పూజలతో పాటు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద పలువురు భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వలివేటి శివనారాయణ, రామానుజం, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ద్వాదశి వేడుకలు..

బల్లికురవ: శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీకమాసం క్షీరాబ్ధిద్వాదశి సందర్భంగా శుక్రవారం మహిళలు ఆలయాలు ఇళ్లల్లో తులసీదేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. చెన్నుపల్లి, బల్లికురవ, కొణిదెన అంబడిపూడి, గుంటుపల్లి, కొమ్మినేనివారిపాలెం, కూకట్ల పల్లి, కొప్పరపాడు గ్రామాల్లో తులసి చెట్టు కింద దీపాలు వెలిగించి లక్ష్మీ అమ్మవారికి పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ మేరకు గ్రామాల వారీగా వారిగాసి చెట్టుతో పాటు, ఉసిరి చెట్టుకు పూజలు చేశారు.



చెన్నుపల్లిలో తులసి చెట్టువద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఫ్యాన్ ప్రభంజనం



ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న కృష్ణచైతన్య

- ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని మోదేపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య గ్రామంలోని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ఘనత ఒక్క జగన్‌కే దక్కిందన్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలు పచ్చి అబద్ధాలు అని.. గత ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మీఇంటి వద్దకు ప్రతిపక్షాలు వచ్చి అడిగితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గత ప్రభుత్వంలో ఎందుకు చేయలేదని వారిని నిలదీయాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. అనంతరం ఇంటింటికి వెళ్ల బుక్‌లెట్ అందజేసి సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను మళ్లీ సీఎంను చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అవిశెన జ్యోతి, పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

పావులూరులో నేత్రదానం



సుబ్బారావు (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని పావులూరు గ్రామానికి చెందిన చెరుకూరి సుబ్బారావు (62) శుక్రవారం మృతి చెందడంతో ఆయన నేత్రాలను కుటుంబ సభ్యుల అనుమతితో ఇంకొల్లు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు సేకరించారు. శంకర కంటి ఆసుపత్రికి చెందిన వైద్యులు దాత కార్నియాలను సేకరించారు. దాత కుటుంబ సభ్యులు భార్య సుందరమ్మ, కుమార్తెలు ధనలక్ష్మి, పద్మ, మల్లీశ్వరిలకు అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు, రోటరీ అధ్యక్ష, కోశాధికారి కమలేశ్వరరావు, సాంబశివరావుతో పాటు సభ్యులు అభినందించారు.

బైక్ అదుపుతప్పి యువకుడికి గాయాలు

మార్టూరు: ద్విచక్రవాహనం అదుపుతప్పి ఓ యువకుడు గాయపడిన ఘటన కోనంకి సమీపంలో శుక్రవారం జరిగింది. స్థానికులు సమాచారం మేరకు మండలలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన పీ వెంకట భానుప్రసాద్ బైకుపై అద్దంకి వెళ్తూ కోనంకి ఫ్లైఓవర్ సమీపంలో వాహనం అదుపు తప్పి కింద పడ్డాడు. గాయమైన అతడిని పోలీసులు మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఓటు హక్కుపై అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్

యద్దనపూడి: సమాజంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కులపై అవగాహన కలిగి ఉండాల్సి ఉందని తహశీల్దార్ రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బీఎల్ఓలు, సిబ్బంది, గ్రామస్తులకు ఓటు హక్కు వినియోగంపై అవగహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ మీ ప్రాంతంలో తప్పకుండా ఓటు హక్కు కోసం అర్జీలు పెట్టుకోవాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోని నాయకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.